# సర్వశిక్షా అభియాన్(యస్.యస్.ఎ), ఆంధ్రప్రదేశ్

## తరగతి సంసిద్ధతా కార్యక్రమం

**(స్థాయికి తగిన బోధన ద్వారా తరగతిలో కొనసాగుటకు అవసరమైన స్థాయిని సాధించడం)**

**కార్యక్రమ వివరములు:**

- జున్ 22 నుండి ఆగస్ట్ 05 వరకు 45 రోజులలో విద్యార్థులందరూ ప్రస్తుత తరగతిలో కొనసాగుటకు అవసరమైన స్థాయి సాధించుటకు ఉద్దేశించబడిన కార్యక్రమమే తరగతి సంసిద్ధతా కార్యక్రమం.

**లక్ష్యాలు:**

- 2 నుండి 10 తరగతులకు చెందిన విద్యార్థులలో గత తరగతులకు (Previous Classes) సంబంధించిన తెలుగు, ఆంగ్లము, హిందీ, గణితముల యందు అవసరమైన(ముఖ్యమైన) సామర్థ్యాలు/అంశాలను సాధించి ప్రస్తుతం చదువుతున్న తరగతికి సంసిద్ధులను చేయడం.
- ప్రాథమిక స్థాయిలో తెలుగు, ఆంగ్లం మరియు గణితంలకు అధికప్రాధాన్యత నీయడం. ప్రాథమికోన్నత, ఉన్నతస్థాయిలలో వెనుకబడినట్లు గుర్తించిన అన్ని సబ్జక్టులకు తగిన ప్రాధాన్యత నీయడం.
- గత విద్యా సంవత్సరంలోని పాఠ్యాంశాలలోని ముఖ్య విషయాలు, భావనలను పునశ్చరణ చేయడం. దీనికి గత తరగతి సిలబస్, SCERT రూపొందించిన ఉపాధ్యాయకరదీపికలను ఉపయోగించడం.
- చదవటం, వ్రాయడం, సాధారణ గణితప్రక్రియలలో ప్రతి విద్యార్థి పట్టు సాధించేలా చేయడం.
- **విద్యార్థి స్థాయికి తగిన బోధన నిర్వహించడం** ద్వారా **తరగతిలో కొనసాగుటకు అవసరమైన స్థాయిని** సాధించడం ద్వారా పాఠశాలల్లో నిలకడ సాధించి, డ్రాపౌట్ రేటు ను తగ్గించడం.
- ఆనందకరంగా, ఆసక్తి దాయకంగా బోధనాభ్యసన కృత్యాలను నిర్వహించడం ద్వారా పిల్లలను పాఠశాల పట్ల, బోధనాభ్యసన పట్ల ఆకర్షితులను చేయడం.

www.khaleelidea.webnode.com

www.fiistudio.com

## కాలనిర్ణయ పట్టిక:

- 45 రోజుల కొరకు ప్రత్యేకంగా కాల నిర్ణయ పట్టిక అమలు చేయవలసి ఉంటుంది.
- రెగ్యులర్ పాఠ్యాంశాలకు ఏమాత్రం ఆటంకం కలుగకుండు నట్లు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి.

**ప్రాథమిక తరగతులు-కేటాయించవలసిన పీరియడ్లు, సమయం**

| తరగతి | **ఉదయం**<br>పాఠ్యపుస్తక బోధన<br>(రెగ్యులర్ బోధన) | **మధ్యాహ్నం**<br>సంసిద్ధతా కార్యక్రమం |
|---|---|---|
| 2,3,4 మరియు 5 తరగతులు | • నిర్ధారించిన సిలబస్ నందలి అంశములను బోధించుట | • గత మూడు సంవత్సరాలుగా సంసిద్ధతా కార్యక్రమ నిర్వహణకు ఇచ్చిన మాడ్యూల్స్ నందలి అంశముల ఆధారంగా ఉపాధ్యాయులు వారి సృజన, వృత్తి నైపుణ్యాన్ని ఉపయోగించి పిల్లల స్థాయి ఆధారంగా తయారుచేసుకున్న ప్రణాళికతో బోధన |

- ప్రాధమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో వారంలో ఉన్న 48 పీరియడ్లను క్రింద సూచించిన విధంగా విభజించుకొని బోధనాభ్యసన నిర్వహించాలి. ఇందుకు తగిన కాలనిర్ణయ పట్టిక రూపొందించుకొని అమలు చేయాలి.
- ఒక వారంలో ఉండే మొత్తం 48 పీరియడ్లలో 30 పీరియడ్లను రెగ్యులర్ పాఠ్యబోధనకు, మిగిలిన 18 పీరియడ్లను తరగతిలో కొనసాగుటకు అవసరమయ్యే స్థాయి సాధనకు కేటాయించాలి.

www.khaleelidea.webnode.com

www.fiistudio.com

## ప్రాథమికోన్నత, ఉన్నత స్థాయి తరగతులు- కేటాయించవలసిన పీరియడ్లు, సమయం

| విషయం | రెగ్యులర్ సిలబస్ బోధించవలసిన పీరియడ్లు | తరగతి సంసిద్ధత నిర్వహించవలసిన పీరియడ్లు |
|---|---|---|
| తెలుగు | 4 | 4 |
| హిందీ | 2 | 2 |
| ఆంగ్లం | 6 | 6 |
| గణితం | 6 | 6 |
| సామాన్య శాస్త్రం | 6 | - |
| సాంఘిక శాస్త్రం | 6 | - |
| **మొత్తం** | **30** | **18** |

**కార్యక్రమ నిర్వహణ:**

- పై విధంగా పీరియడ్లను విభజించుకొని కాలనిర్ణయ పట్టికను రూపొందించి ప్రతి తరగతిలో ప్రదర్శించాలి. తప్పకుండా అమలుచేయాలి.
- ఈ కార్యక్రమ నిర్వహణ సమయంలో ఆటలు, క్రాఫ్ట్, గ్రంథాలయం, కంప్యూటర్ వంటి పీరియడ్లను సంసిద్ధతా కార్యక్రమము నందు నిర్ధారించిన సబ్జెక్టులకు సర్దుబాటు చేయాలి.
- రెగ్యులర్ బోధనకు ఆటంకం కలగకుండా, విద్యార్థుల స్థాయి సాధనకు అనుకూలంగా కాలనిర్ణయ పట్టిక రూపొందించుకోవచ్చు.
- వివిధ సబ్జెక్టులలో వివిధ స్థాయిలలో ఉన్న పిల్లల సంఖ్యను బట్టి ఆయా సబ్జెక్టులకు కాలనిర్ణయ పట్టికనందు ప్రాధాన్యతను ఇవ్వాలి. అంటే ఏ సబ్జెక్టులో ఎక్కువ మంది పిల్లలకు స్థాయి లేకుంటే ఆ సబ్జెక్టుకు ప్రాధాన్యతను ఇచ్చి ఎక్కువ పీరియడ్లను కేటాయించాలి. అవసరాన్ని బట్టి కాలనిర్ణయపట్టిక నందు మార్పు చేసుకోవచ్చును.

**విద్యార్థుల పట్ల వ్యక్తిగత శ్రద్ధ:**

ప్రతి సబ్జెక్ట్ లోఅంశాల వారీగా అవగాహన కల్పించవలసిన విద్యార్థులను గుర్తించి వారిని ఒక బృందంగా చేసి **స్థాయికి తగిన బోధన** చేయుటకు తగిన బోధనావ్యూహాలను అమలు చేయాలి.

www.khaleelidea.webnode.com

www.fiistudio.com

- సంసిద్ధతా కార్యక్రమంలో ప్రతి విద్యార్థి పట్ల పూర్తి వ్యక్తిగత శ్రద్ధను చూపి అందరు విద్యార్థులు తరగతిలో కొనసాగుట కొరకు నిర్ధారించిన సామర్థ్యాలు సాధించేలా చూడాలి.
- ఎవరైనా ఒక విద్యార్థి వ్యక్తిగతంగా ఒక అంశం చేయలేకపోతే, సంఖ్యకు ప్రాధాన్యతనీయక ఒక్క విద్యార్థి ఉన్ననూ ఆయా అంశాలలో అవగాహన కల్పించాలి.
- 45 రోజులకు ప్రత్యేకంగా కార్యాచరణ ప్రణాళిక అమలు చేయవలసి ఉంటుంది.

**ఉపాధ్యాయుల దగ్గర ఉండవలసిన సామగ్రి:**

**మాడ్యూల్స్/సామగ్రి:**

- ప్రాథమికస్థాయి వారికి గతంలో సరఫరా చేసిన సంసిద్ధతా కార్డులు, Easy English Cards, స్నేహబాల కార్డులు, బాల సాహిత్యం, వేసవిబడి మాడ్యూల్ (40 రోజుల కార్యాచరణ ప్రణాళిక), వివిధ కరదీపికలు, ప్రత్యేక ఆవాస శిక్షణా కేంద్రాల (RSTC) కోసం రూపొందించిన పుస్తకాలు, పూర్వపు తరగతులకు చెందిన పాఠ్యపుస్తకాలు.
- వర్ణమాల, గుణింత, ద్విత్వాక్షరాల చార్టులు, ఫ్లాష్ కార్డులు, అగ్గి పుల్లలు, పూసల చట్రం, సంఖ్యా చార్టులు, కార్డులు మొదలగునవి సమకూర్చుకొని బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించాలి. వీటితో బాటు పాఠశాలలో అందుబాటులో ఉన్న బోధనాభ్యసన సామగ్రి, అభ్యాసదీపికలు మరియు ప్రత్యేకంగా రూపొందించిన సామగ్రిని వినియోగించాలి
- పాఠశాలలో అందుబాటులో ఉన్న మొత్తం సామగ్రిని బోధనాభ్యసనలో ఉపయోగించుకోవాలి. ఇంకా అవసరమైన వాటిని సేకరించుకోవాలి, రూపొందించుకోవాలి.

**అమలు చేయవలసిన బోధనా వ్యూహాలు:**

- ప్రతి విద్యార్థి ప్రస్తుత స్థాయిని గుర్తించి 45 రోజులలో విద్యార్థివారీగా సాధించవలసిన లక్ష్యాన్ని నిర్ధారించుకోవాలి.
  - విద్యార్థి తెలుగు, గణితం, ఆంగ్లంలలో ఏ అంశాలలో ప్రగతి సాధించవలసి ఉన్నదో లక్ష్యాన్ని నిర్ధేశించుకొని వారం వారం ప్రగతిని అంచనా వేస్తూ బోధన నిర్వహించాలి.
  - విద్యార్థి **స్థాయికి తగిన బోధన** చేయడం ద్వారా అన్ని సబ్జెక్టులలో ఆయా **తరగతులలో కొనసాగుటకు అవసరమైన స్థాయిని** సాధించేటట్లు చూడాలి.

**ఎలా నిర్వహించాలి?:**

- వ్యక్తిగత బోధన, ట్యుటోరియల్ పద్ధతి మాదిరిగా సమస్థాయి వారినందరిని గ్రూపులుగా చేసి బోధించడం, బృందాలుగా స్వయం అభ్యసనకు వీలు కల్పించడం వంటి అవసరమైన

www.khaleelidea.webnode.com

www.fiistudio.com

బోధనా వ్యూహాలను రూపొందించుకోవాలి. తద్వారా స్థాయికి తగిన బోధన నిర్వహించి **తరగతిలో కొనసాగుటకు అవసరమైన స్థాయిని** సాధించాలి.

- తరగతిలో అప్పటికే నిర్ధారింపబడిన స్థాయి కల్గిన విద్యార్థులను ఇతర విద్యార్థులకు సహకారం అందించేందుకు ఉపయోగించుకోవాలి (Peer Group Teaching).
- ఒక్క అంశంలో అవగాహన లేకపోయిననూ ఆ విద్యార్థులను ఇతర విద్యార్థులకు సహకారం అందించేందుకు ఉపయోగించరాదు.
- ఈ కార్యక్రమ సమయంలో ఆయా సబ్జెక్టుల  నేపథ్యం ఉన్న ఇతర ఉపాధ్యాయుల సహకారం తీసుకోవడం, వీలైతే వారికి కూడా పీరియడ్ కేటాయించడం ద్వారా బాధ్యతలు అప్పగించడం వంటివి చేయాలి.

## ఉపాధ్యాయులుగా చేయవలసినది:

- టీచర్ తాను రూపొందించుకొన్న, అమలుచేసిన కార్యాచరణ ప్రణాళిక మరియు బోధనా వ్యూహాలను తన డైరీలో తప్పక నమోదు చేయాలి.
- సంసిద్ధతా కార్యక్రమంనందు ఇచ్చిన వాటితో బాటు ఉపాధ్యాయులు స్వయంగా అదనపు కృత్యాలను రూపొందించుకొని అమలు చేయాలి.
- ప్రతి విద్యార్థి తన అభ్యసన వేగానికి అనుగుణంగా నేర్చుకోవడానికి (అభ్యసనం చేయడానికి) ఉపాధ్యాయుడు తోడ్పడాలి.
- బోధనాభ్యసన ప్రక్రియలకు చెందిన ప్రతి సబ్జెక్టు అంశాలు విద్యార్థుల నోటుపుస్తకాలలో నమోదు కాబడి ఉండాలి.  పిల్లల పనికి అధిక ప్రాధాన్యతను ఇవ్వాలి.
- బోధనా వ్యూహాలు (వివిధ బోధనా పద్ధతులు) పిల్లలు ఆసక్తికరంగా పాల్గొనేటట్లు, ఆనందంగా అభ్యసించేటట్లు ఉండాలి.
- విద్యార్థులు తరగతిలో కొనసాగే స్థాయిని ఖచ్చితంగా సాధించేటట్లు ఉపాధ్యాయులు బాధ్యత వహించాలి.
- ప్రతి విద్యార్థికి సంబంధించి 45  రోజులలో సాధించిన ప్రగతి విద్యార్థులలో కనబడాలి.
- ఒకసారి ప్రగతి సాధించిన విద్యార్థి మరల వెనకబడినాడని చెప్పే సందర్భాలు ఉండరాదు.
- ఆలస్యంగా పాఠశాలలో చేరిన విద్యార్థుల పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ వహించి కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలి.
- **Children Performance Assessment Register ను తప్పనిసరిగా అమలు పరచవలెను.**

www.khaleelidea.webnode.com

www.fiistudio.com

**నమోదు చేయవలసినవి:**

- తెలుగు, గణితం, ఆంగ్లం, హిందీలకు సంబంధించి అన్ని తరగతులకు ఈ 45 రోజులు రోజువారిగా అమలు చేయవలసిన కార్యాచరణ ప్రణాళిక తయారుచేసుకొని ఖచ్చితంగా అమలు చేయాలి. .
- సంసిద్ధతా కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల స్థాయి, ప్రగతి వివరాలను ప్రతి వారం నమోదు చేయాలి.
- విద్యార్థుల ప్రగతి నమోదు రిజిష్టర్ విద్యాసంవత్సరం మొత్తం పాఠశాలలో అందుబాటులో వుండాలి. సందర్శకుల పరిశీలనార్థం కొరకు ఇవ్వాలి.
- రిజిష్టర్ ను పరిశీలించినప్పుడు తరగతిలో చేరినప్పుడు విద్యార్థులు ఉన్న స్థాయి, సంసిద్ధతా కార్యక్రమ నిర్వహణ తర్వాత సాధించిన ప్రగతి స్థాయి, ప్రస్తుతస్థాయి మొత్తం వివరంగా అర్థం కావాలి. రిజిష్టర్లో నమోదు చేసిన ప్రగతి విద్యార్థులను పరిశీలించినప్పుడు (పరీక్షించినప్పుడు) కూడా కనబడాలి.
- ప్రతి తరగతిలో నిర్ధారించుకున్న సబ్జెక్టులలో వివిధ కాల వ్యవధులలో సాధించిన ప్రగతిని, ఇచ్చిన పట్టిక నమూనా ఆధారంగా వివరాలు రిజిష్టర్ లో నమోదు చేయాలి.
- ప్రతి 7 రోజులకు విద్యార్థులు సాధించిన ప్రగతిని నమోదు చేయాలి.
- విద్యార్థుల ప్రగతి ఆధారంగా ప్రతి శనివారం పాఠశాల పనిగంటల తదుపరి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించి మిగిలిన రోజులకు లక్ష్యాలను సాధించుటకు వీలుగా ప్రణాళిక రూపొందించుకొని అమలు చేయాలి.

**ప్రగతి నమోదు చేయవలసిన విధానం:**

ఉపాధ్యాయులు ముందుగా నిర్ధారించుకున్న అన్ని అంశాలు విద్యార్థులు సాధించేలా చూసి విద్యార్థి ప్రగతిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ సాధించిన ప్రగతిని ప్రగతి నమోదు రిజిష్టర్ లో నమోదు చేయాలి.



www.fiistudio.com

## Children Performance Assessment Register (CPAR)

### తరగతి సంసిద్ధతా కార్యక్రమం – ప్రగతి నమోదుపత్రం

**ఉపాధ్యాయుని పేరు** : .................................................... **పాఠశాల పేరు** : ...................................

**తరగతి** : .................................................... .... **మండలం** :......................

| క్రమ సంఖ్య | విద్యార్థి పేరు | తెలుగు | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | నిర్ధారించిన సామర్థ్యం | మొదటి వారంలో సాధించిన ప్రగతి Level-I | రెండవ వారంలో సాధించిన ప్రగతి Level-II | మూడవ వారంలో సాధించిన ప్రగతి Level-III | నాల్గవవారంలో సాధించిన ప్రగతి Level-IV | ఐదవ వారంలో సాధించిన ప్రగతి Level-V | ఆరవ వారంలో సాధించిన ప్రగతి Level-VI |
| 1 | | | | | | | | |
| 2 | | | | | | | | |

1. ఇదే విధంగా అన్ని సబ్జక్టులకు ప్రగతి నమోదు రిజిష్టర్ తయారు చేసుకోవాలి. ఒక తరగతికి సంబంధించి ఒక రికార్డు నందు నమోదు చేయాలి.
2. ప్రతివారంలో సాధించవలసిన సామర్థ్యాలను ముందుగా నమోదుచేసుకోవాలి.
3. గణితంలో కూడా ఇదే విధంగా రిజిష్టర్ ను నిర్వహించాలి.
4. ముఖ్యంగా తెలుగు, గణితం, ఇంగ్లీషు ప్రాథమిక స్థాయి
   తెలుగు, లెక్కలు, ఇంగ్లీషు మరియు హిందీ – ప్రాథమికోన్నత స్థాయి
5. ఆరవ తరగతి లో కూడా పాఠశాల సంసిద్ధతా కార్యక్రమాన్ని అమలు పరచాలి

www.khaleelidea.webnode.com

www.fiistudio.com

**కార్యక్రమ పర్యవేక్షణ:**

వివిధ స్థాయిలలోని అధికారులు, మానిటరింగ్ సిబ్బంది కార్యక్రమ అమలును క్రమం తప్పక పర్యవేక్షణ చేయాలి. తరగతి సంసిద్ధతా కార్యక్రమం అమలు అనంతరం విద్యార్థులు వారి తరగతి కి నిర్దేశించిన స్థాయిని కనీసం 90 శాతం సాధించగలగాలి.

- **పాఠశాల స్థాయి**: ప్రధానోపాధ్యాయులు క్షేత్రస్థాయినందు గల మొదటి పర్యవేక్షక అధికారులు. కావున వీరు పాఠశాలలలో గల అందరు ఉపాధ్యాయులకు 45 రోజులలో సాధించవలసిన లక్ష్యాలను నిర్ధారించి ప్రతి 7 రోజులకు ఒకసారి ఎంతమేరకు ప్రగతి సాధించారో పరిశీలించాలి, సమీక్షించాలి.
- **మండల స్థాయి**: మండల విద్యాశాఖాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు మండలం నందలి అన్ని పాఠశాలలను మానిటరింగ్ చేయాలి.
- **డివిజనల్ స్థాయి**: డిప్యూటి ఎడ్యుకేషనల్ ఆఫీసర్లు, డివిజనల్ మానిటరింగ్ బృంద సభ్యులు వారి డివిజన్ పరిధిలో గల అన్ని పాఠశాలల యందు కార్యక్రమ అమలును పర్యవేక్షించాలి.
- **జిల్లాస్థాయి** : జిల్లా విద్యాశాఖాధికారి, ప్రాజెక్టు అధికారి, అకడమిక్ మానిటరింగ్ అధికారి, ఇతర సెక్టోరల్ అధికారులు మరియు వారి సహాయకులు క్రమం తప్పక అన్ని మండలాలకు సమ ప్రాధాన్యతను ఇస్తూ కార్యక్రమాన్ని పర్యవేక్షించాలి, సక్రమ అమలుకు కృషి చేయాలి.

**ఎవరెవరు ఏం చేయాలి?:**

- యం.ఇ.ఓలు క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్, డి.యల్.యం.టి సభ్యులు పాఠశాలలను సందర్శించినప్పుడు ప్రతి తరగతిలో కనీసం 20 శాతం విద్యార్థుల స్థాయిని, ప్రగతిని పరిశీలించాలి.
- ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులతో 5 రోజులకు ఒకసారి పిల్లల ప్రగతిపై సమీక్ష నిర్వహించాలి. సమీక్షించిన అంశాలను మినిట్స్ రూపంలో ఉపాధ్యాయ సమీక్ష రిజిష్టర్లో నమోదు చేయాలి. తదుపరి అనుసరణీయ చర్యలు చేపట్టాలి.
- జిల్లా ప్రాజెక్టు కార్యాలయం వారు ప్రతి రోజు ఒక్కొక్కరు కనీసం రెండు పాఠశాలలలో 20 శాతం విద్యార్థుల స్థాయి, ప్రగతిని పరిశీలించాలి.
- తరగతిగది ప్రక్రియల నిర్వహణ (Class Room Process) మరియు కార్యాచరణ ప్రణాళిక అమలు తీరును ప్రత్యక్షంగా పరిశీలించి అవసరమైన సూచనలు ఇవ్వాలి.

www.khaleelidea.webnode.com

www.fiistudio.com

- సందర్శకులు తప్పకుండా పరిశీలనాంశాలను అకడమిక్ గైడెన్స్ రిజిష్టర్ నందు  నమోదు చేయాలి.
- కార్యక్రమ అమలు అనంతరం మండల స్థాయి నందు ప్రధానోపాధ్యాయులతో, జిల్లా స్థాయిలో యం.ఇ.ఓ లతో సమీక్షా సమావేశాలను నిర్వహించాలి.  తదుపరి కార్యాచరణ తయారుచేయాలి.

**గమనించాల్సిన అంశాలు:**

- కాలనిర్ణయ పట్టిక
- అంశాల వారీగా విషయాల వారీగా కార్యాచరణ ప్రణాళిక అమలు(ప్రతి సబ్జెక్టు తరగతికి ప్రత్యేకం)
- ఉపాధ్యాయుల బోధనా తీరు
- విద్యార్థులు. ఉపాధ్యాయులు ఉపయోగిస్తున్న సామగ్రి
- విద్యార్థుల ప్రగతి, నోటు పుస్తకాలలలో పిల్లల పని
- ఉపాధ్యాయుల డైరీ
- విద్యార్థుల ప్రగతి నమోదు రిజిష్టర్
- ఉపాధ్యాయ సమీక్షా సమావేశాల నిర్వహణ
- సందర్శకుల సూచనలను అమలు చేసిన విధానము

www.khaleelidea.webnode.com

www.fiistudio.com

**ఇంకనూ ఏం చేయాలి:**

- విద్యార్థులు తరగతిలో కొనసాగే స్థాయిలో లేకుంటే, ప్రస్తుత తరగతి అంశాలలో వెనకబడి ఉంటే విద్యా సంవత్సరము మొత్తం పని దినాలలో స్థాయి ఆధారంగా బోధన చేసి తరగతి స్థాయిని సాధించేలా నిరంతరం ప్రక్రియ కొనసాగించాలి.
- ఇందుకు వివిధ సబ్జెక్టులలో విద్యార్థులకు స్థాయి ఆధారంగా అవసరమైన పీరియడ్లు కేటాయించుకోవాలి.
- పాఠ్యాంశ బోధనకు సంసిద్ధత ఎలానో ప్రతి విద్యాసంవత్సరం ప్రారంభంలో కూడా సంసిద్ధతా కార్యక్రమం అంతే అవసరం.
- పాఠశాల సంసిద్ధతా కార్యక్రమాలు "బాలలను" ఇంటి వాతావరణం/అంగన్ వాడీ వాతావరణం నుండి బడి వాతావరణానికి సరయిన పద్ధతిలో అలవాటు పడడానికి ఎంతగానో తోడ్పడతాయి.
- అదే విధంగా ఒక తరగతి నుండి పై తరగతికి వెళ్ళే విద్యార్థులకు తరగతి సంసిద్ధతా కార్యక్రమాలు ఆ తరగతి లక్ష్యాలను సాధించుటకు తోడ్పడతాయి.

**పాఠశాల సంసిద్ధతా కార్యక్రమాలు:**

- ఇంటి నుండి/అంగన్ వాడి నుండి మొదటి తరగతిలో చేరిన విద్యార్థులను ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేయడం ద్వారా పాఠశాలకు మానసికంగా సంసిద్ధులను చేయాలి.
- బడిలో చేరిన విద్యార్థులు పూర్తికాలం బడిలో కొనసాగుటకు వీలుగా ఆహ్లాదకరంగా ఈ కార్యక్రమాలు చేయాలి.
  - ➢ జూన్ 15 నుండి ఆగష్టు 05 వరకు మొదటి 45 రోజులు ఉదయం మొదటి, రెండు పీరియడ్లు అభినయగేయాలు, మూడవ, నాల్గవ పీరియడ్లు కథలు, మధ్యాహ్నం ఐదు, ఆరో పీరియడ్లు కృత్యాలు, ఏడవ పీరియడ్ ఆటలు ఆడించాలి.
  - ➢ ఉదయం మొదటి, రెండవ పీరియడ్లు తెలుగు, మూడవ పీరియడ్ గణితం, నాలుగో పీరియడ్ ఆంగ్లం బోధించాలి. మధ్యాహ్నం ఐదో పీరియడ్ అభినయగేయాలు, ఆరో పీరియడ్ కథలు, ఏడో పీరియడ్ కృత్యాలు, ఆటలు ఆడించాలి.

www.khaleelidea.webnode.com

www.fiistudio.com